జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :210 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 11 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# సంస్థల పనులు

## మొదలయితేనే లక్ష్యం

### ఎస్ఐపీబీ సమావేశంలో చంద్రబాబు

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సంస్థలు ఉత్పత్తి మొదలు పెడితేనే లక్ష్యం చేరినట్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆయా సంస్థలు త్వరగా పనులు చేపట్టాల్సి ఉందన్నారు. పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలన్నారు. సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. మంత్రులు లోకేశ్, టీ-జీ భరత్, అనగాని సత్యప్రసాద్, సుభాష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటు-ప్రతిపాదనలపై చర్చించిన సీఎం.. వాటికి ఆమోదం తెలిపారు. సంస్థల ఏర్పాటు అనంతరం ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు చేస్తాం. ఐటీ- కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు ఉంటాయి. కొత్తగా రాష్ట్రానికి రూ.31,167 కోట్ల పెట్టు-బడులు, 32,633 ఉద్యోగాలు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు జరిగాయి. కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 సమావేశాలు నిర్వహించామని అన్నారు.

# ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం.. తలంబ్రాల పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు!



తిరుమల: ఒంటిమిట్టలో శనివారం జరగనున్న సీతారాముల కల్యాణం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. తిరుమల: ఒంటిమిట్ట రామాలయంలో శనివారం జరగనున్న శ్రీసీతారాముల కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీనిపై తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో సమీక్ష నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని 147 గ్యాలరీల్లో 60వేల మంది వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి గ్యాలరీలో పారామెడికల్, పోలీసులు, శ్రీవారి సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కల్యాణ వేదిక వద్ద తలంబ్రాల పంపిణీకి తొలిసారిగా 28 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు తలంబ్రాలు, లడ్డూ, కంకణం, అన్నప్రసాదాలు అందించనున్నారు. కాలినడకన వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసినట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. "షెడ్ల వద్ద పానకం, మజ్జిగ, చలివేంద్రం, కూలర్లు ఉండేలా చూస్తున్నాం. ఆలయ సమీపంలో క్యూలైన్లలో వెళ్లే భక్తుల కోసం జర్మన్ షెడ్లు, సీతారాముల కల్యాణోత్సవం వీక్షించేలా 23 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశాం. 2,500 మంది పోలీసులు, 400 మంది తితిదే విజిలెన్స్ సిబ్బందితో భద్రతా కల్పిస్తున్నాం. ఆలయ పరిసరాల్లో 130 సీసీ కెమెరాలు, 7 డ్రోన్లతో పర్యవేక్షిస్తాం"అని తెలిపారు.

# వక్ఫ్ బిల్లుపై వైకాపా దొంగాట



### ఘాటు విమర్శలు చేసిన నారాయణ

**తిరుపతి:** వక్ఫ్ బిల్లుపై వైకాపా దొంగాట ఆడిందని సీపీఐ నేత నారాయణ విమర్శించారు. వైకాపా ద్వంద్వ ప్రమాణాలు అవలంబిస్తోందని మండిపడ్డారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైకాపా రాజ్యసభలో ఒకలా.. లోక్‌సభలో మరోలా మద్దతిచ్చిందని చెప్పారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈ నెల 12న నిరసనలు చేపడుతున్నట్లు- తెలిపారు. పోలీసుల మనోధైర్యం దెబ్బతీసేలా జగన్ మాట్లాడకూడదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి ఇష్టమొచ్చినట్లు- మాట్లాడటం తప్పు అని పేర్కొన్నారు. ట్రేడ్ వార్ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుంది. చింతపల్లె అటవీ ప్రాంతానికి డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వెళ్లడం, రాత్రి బస చేసిన విధానం బాగుంది. వచ్చే ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశంతోనే భాజపా భాష, డీలిమిటేషన్, వక్ఫ్ బోర్డు అంశాలను ముందుకు తీసుకుని పోతోంది. వక్ఫ్ బోర్డు ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు ఇవ్వాలనేది ఆ పార్టీ కుట్రని నారాయణ విమర్శించారు.

# పోసానికి హైకోర్టులో ఊరట

**అమరావతి:** సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఎపి హైకోర్టులో ఊరట లభించింది. పోసానిపై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు పోసా నిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. కేసులో అదనంగా 111 సెక్షన్ తో పాటు-మహిళను అసభ్యంగా చిత్రీకరించా రంటూ సెక్షన్లు నమోదు చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారంటూ విచారణ అధికారి మురళీకృష్ణపై సీరియస్ అయింది. ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించింది. మురళీకృష్ణకు ఫామ్ 1 నోటీసు జారీ చేసింది. రి÷-లపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.






# మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

హైదరాబాద్‌లోపలు చోట్ల ఈదురుగాలుల వర్షం

అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి సూచన

# కాంగ్రెస్ అంటేనే కబ్జాలు....కక్షసాధింపులు

### నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కెటిఆర్

హైదరాబాద్: ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల

మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు



నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



# ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్

దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు-చేసుకున్నామన్నారు.

యంగ్ ఇండియా నా బ్రాండ్

సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్

విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం

### యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శకుస్థాపనలో రేవంత్

హైదరాబాద్: ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమై నదని, ఎన్నికల వే ం ని ్ౕష స్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో

# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

జింకలు చనిపోయినా పట్టించుకోరా

కంచెగచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం

మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి



# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

హైదరాబాద్,: చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు
పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో మూడు జింకలు చనిపోయాయని ఆధారాలతో సహా బయటకు వచ్చాయి. గూడును చెదరగొట్టడంతో దిక్కులేక కుక్కల దాడిలో జింకలు చనిపోయాయి. సల్మాన్‌ను ఒక జింకను చంపితే జైల్లో వేశారు. మరి మూడు జింకల మరణానికి కారణమైన రేవంత్ రెడ్డిపై న్యాయపరమైన చర్య తీసుకోవాలి కదా.. అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు- ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదురుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు- వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ- కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో
ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

## విశాఖ మేయర్ పీఠం పోరు

**విశాఖపట్టణం:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు అనూహ్యమైన మలుపులు తిరుగుతున్నాయి. పోటాపోటీ క్యాంప్ లు నడుపుతున్న టీడీపీ, వైసీపీలు శిబిరాలను విదేశాలకు తరలించాయి. దీంతో మేయర్ హరి వెంకట కుమారి అవిశ్వాస పరీక్ష చుట్టూ ఉత్కంఠ రెట్టింపైంది. గ్రేటర్ మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ నో కాన్ఫిడెన్స్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 19వ తేదీన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఎక్స్ ఆఫీస్ లో కలిపి మ్యాజిక్ ఫిగర్ 74 కాగా.. గ్రేటర్‌లో బలాబలాలపై కూటమి, వైసీపీ ఎవరి లెక్కలు వాళ్లవి.. బీజేపీ, జనసేనతో కలిసి తమ బలం 61కి పెరిగిందని.. మేయర్ పదవి దక్కించుకోవడం ఖాయం అనే ధీమా టీడీపీలో కనిపిస్తోంది.. అయితే, ఈ నెంబర్ గేమ్ ను వైసీపీ పట్టించుకోవడం లేదు. ఎక్స్ ఆఫీషియోతో కలిపి తమ సంఖ్యా బలం 37గా లెక్కేసుకుని అవిశ్వాసం
వీగిపోవడం ఖాయం అనే అంచనాకు వచ్చింది. అటు-, కూటమి.. ఇటు వైసీపీ రెండు చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముందుగానే తన కార్పొరేటర్లను బెంగుళూరు తరలించేసింది. సమయం దగ్గర పడుతున్న తరుణంలో అనూహ్యంగా శిబిరాన్ని శ్రీలంకకు మార్చేస్తోంది. అందరూ కాల్పోయినా కొంత మందిని షిఫ్ట్ చేయడం అనివార్యంగా భావించినట్లు- తెలిసింది. అదే సమయంలో వైసీపీలో గెలిచి ఇటీ-వలకూటమిలో చేరిన కార్పొరేటర్లతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ప్రస్తుతం వున్న లెక్క ప్రకారం కూటమికి ఇద్దరు సభ్యులు అవసరం వుంది. దీంతో వైసీపీ పూర్తి స్థాయి వ్యూహం పన్ని అమలు చేస్తోంది.
మరోవైపు, సంఖ్యాబలం కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి పెద్ద టాస్క్. దీంతో కొన్నిరోజులుగా భీమిలిలో నడుస్తున్న క్యాంప్ ను మలేషియాకు తరలించింది. తొలి ప్రయత్నంలో 26 మంది విదేశాలకు జంప్ అయ్యారు. నిజంగానే మేయర్ ను దించే సంఖ్యాబలం ఉంటే విదేశాల్లో శిబిరాలు ఎందుకో చెప్పాలని వైసీపీ ప్రశ్నిస్తోంది. మేయర్ పై అవిశ్వాసం ప్రకటించిన కూటమి.. ఇప్పుడు డిప్యూటీ- మేయర్ కు నోటీ-సులు ఇచ్చింది. డిప్యూటీ మేయర్ శ్రీధర్ ను తప్పించాలని భావిస్తుండగా.. జనసేన ఓటు కీలకంగా మారింది.. మొత్తం పార్టీకి 11మంది సభ్యులు ఉండగా.. క్యాంప్ రాజకీయాలు వద్దని హైకమాండ్ వారించినట్టు తెలిసింది. అయితే, మేయర్ పై అవిశ్వాసం ఆషామాషీ వ్యవహారం కాదని అర్థం కావడంతో అధికార, విపక్షాలు వ్యూహాలు రాటుదేలుతున్నాయి.

## ఒంటిమిట్ట కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



తిరుమల ఒంటిమిట్ట రామాలయంలో శనివారం జరగనున్న శ్రీసీతారాముల కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందుకోసం టిటిడి భారీగా ఏర్పాట్లు చేయడంతో పాటు, లడ్డూలను కూడా సిద్ధంచేసింది. ఈ మేరకు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తిరుమలలో సమీక్ష నిర్వహించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు పట్టు-వస్త్రాలు సమర్పించనున్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని 147 గ్యాలరీల్లో 60వేల మంది వీక్షించేలా ఏర్పాట్లు- చేశారు. ప్రతి గ్యాలరీలో పారామెడికల్, పోలీసులు, శ్రీవారి సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కల్యాణ వేదిక వద్ద తలంబ్రాల పంపిణీకి తొలిసారిగా 28 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు తలంబ్రాలు, లడ్డూ, కంకణం, అన్నప్రసాదాలు అందించనున్నారు. కాలినడకన వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. షెడ్ల వద్ద పానకం, మజ్జిగ, చలివేంద్రం, కూలర్లు ఏర్పాటు చేశారు. ఆలయ సమీపంలో క్యూలైన్లలో వెళ్లే భక్తుల కోసం జర్మన్ షెడ్లు, సీతారాముల కల్యాణోత్సవం వీక్షించేలా 23 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు- చేశాం. 2,500 మంది పోలీసులు, 400 మంది తితిదే విజిలెన్స్ సిబ్బందితో భద్రతా కల్పిస్తున్నాం. ఆలయ పరిసరాల్లో 130 సీసీ కెమెరాలు, 7 డ్రోన్లతో పర్యవేక్షిస్తామని తెలిపారు.

# మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

**అమరావతి:** ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు



పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ-సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2. లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

# ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్

అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని
అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమిని ఏర్పాటు- చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు- కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా..




పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా..అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-లో కూడా పెద్ద కంపెనీలు పోటీ-పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా
చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. 25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు-.. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు- స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లు సజావుగా సాగాలి

విజయవాడ: పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే అభివృద్ధి ఆగిపోతుందని, చేయాల్సిన పనులు నిలిచిపోతాయని అన్నారు. ఏపీ మున్సిపల్ కమిషనర్ల ఒకరోజు వర్క్ షాపు విజయవాడలో జరిగింది.. వర్క్‌షాప్ కు హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ మునిసిపల్ కమిషనర్లు రెవెన్యూ పై దృష్టిపెట్టాలని అన్నారు.. అలాగే కలెక్షన్లు లేకపోతే ఏమీ చేయలేం అన్నారు.. ఏ మునిసిపాలిటీ- కలెక్షన్ ఆ మునిసిపాలిటీలోనే వినియోగించుకునేలా అవకాశం ఇచ్చారు.. వచ్చే మార్చి నాటికి 80 శాతానికి పైగా కలెక్షన్లు జరిగిపోవాలన్నారు.. కుక్కల స్టెరిలైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మునిసిపాలిటీ-లు స్వయం పరిపాలన చేయాలి.. కలెక్షన్లు లేనిదే మనం ఏమీ చేయలేం.. 2014-19 మధ్యలో అండర్ అసెస్మెంట్లు రెగ్యులరైజ్ చేయలేదు.. అప్పట్లో రాష్ట ఖజానా బాగానే ఉండేది... ప్రతీ వారం కలెక్షన్ గురించి నేను అడుగుతూనే ఉంటాను.. ట్యాక్స్‌లు కట్టకపోతే కరెంటు- కట్ చేస్తామని స్పష్టం చేశారు..



స్వచ్ఛ ఆంధ్ర, మునిసిపాలిటీ-లు 50-50 విధానంలో మెషీన్లు కొనాలి.. రాబోయే రోజుల్లో అంతా మెకనైజ్డ్ విధానాలే... రాబోయే రెండేళ్ళలో మునిసిపల్ బిల్డింగ్ లు కట్టే ఆలోచన లేదన్నారు మంత్రి నారాయణ.. చాలాకాలంగా ఉండిపోయిన చెత్త అక్టోబర్ 2 నాటికి లేకుండా చేయాలి.. ఆఆఇ, ఆఃఘఐ లు కూడా జరగాలి అన్నారు.. కుక్కలకు వేక్సినేషన్ పూర్తిస్థాయిలో జరగాలి.. గుంటూరులో చిన్న పిల్లాడి మరణం చాలా దారుణం.. కుక్కల స్టెరిలైజేషన్ అనేది ప్రధాన అంశంగా మీరు పూర్తి చేయాలి.. వేసవి నీటి ఎద్దడి కష్టం రాకుండా అందరూ చూడాలి... బిందెలు పట్టు-కుని మహిళలు రోడ్ల మీదకు రాకుండా చూడాలి అని
ఆదేశించారు మంత్రి నారాయణ.. ఇక, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరంలో మునిసిపల్ కమీషనర్లు ఏం చేయాలి అనేది ఇవాళ వర్క్ షాప్ లో ఇవ్వడం జరుగుతుంది.. ఇవాళ ఇచ్చే విధానాల ఆధారంగా మునిసిపల్ కమీషనర్ల రివ్యూ జరుగుతుంది.. నగర జనాభా ఎప్పటికప్పుడు పెరుగుతుంది .. ఆస్థిపన్ను వసూలు చేయడం ప్రధాన టార్గెట్‌గా ఉండాలన్నారు.. వసూలు చేసిన ఆస్థిపన్ను ఆయా మునిసిపాలిటీ-లే వినియోగించుకోవచ్చు.. మార్చి 30 నాటికి 80 శాతంపైగా రెవెన్యూ కలెక్షన్ ఉండాలి అని స్పష్టం చేశారు..

# యాసంగి ధాన్యం కొనుగోళ్లలో తరుగు కోతలు విధించవద్దు:

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్




రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో ఎలాంటి తరుగు కోతలు విధించవద్దని ధాన్యం కల్లాల వద్ద రైతులకు అన్ని వసతులు కల్పించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.
కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి యాసంగి ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ అధికారులతో, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ప్రభుత్వం ఎటువంటి లోటూ రానివ్వడం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క గుంట భూమి కూడా ఎండిపోకుండా చివరి ఆయకట్టు వరకు సాగు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. గత కొనుగోళ్లలో రైతుకు 48 గంటల్లోగా ధాన్యం విక్రయ సొమ్ము చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు.
యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుకు కావలసిన అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించాలని సూచించారు. తేమ, తాలు పేరిట ధాన్యంలో కోతలు, కటింగ్ వంటివి చేయరాదని అన్నారు. రైతులు ఎక్కువ కాలం కల్లాల వద్ద నిరీక్షించకుండా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా చేసే లారీలు వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లరకు తరలించాలని అన్నారు. రైస్ మిల్లర్ల సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. కరీంనగర్ జిల్లాలో గత పంట సీజన్లలో ఎలాంటి కోతలూ లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుత యాసంగిలోనూ అదే తరహాలో కొనుగోళ్లు జరపాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కట్టింగ్ విధించవద్దని మిల్లర్లను ఆదేశించారు. రైతులు శుభ్రమైన, పక్వానికి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా గతంలోనే హార్వెస్టర్లకు సమావేశం నిర్వహించామని తెలిపారు. షెడ్యూల్ హార్వెస్టింగ్ పై కూడా అవగాహన కల్పించామని అన్నారు. కాబట్టి ఈసారి మిల్లర్లకు ఇబ్బందులు ఉండవని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు.
ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు పాల్గొన్నారు.

# వినియోగంలోకి వచ్చిన జిల్లా పోలీసు సాయుధ దళ నూతన కార్యాలయ భవనం



ఉదయం న్యూస్ వనపర్తి

వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్, చొరవతో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ భవనం పని పూర్తి చేసుకొని వినియోగంలోకి వచ్చింది.
నేపథ్యంలోకి వెళితే కొత్త జిల్లాలు ప్రారంభమైనప్పటి నుండి సాయుధ దళ కార్యాలయాన్ని వనపర్తి రెడ్డి సేవా సమితి సంఘ భవనంలో తాతకాలికంగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి నెల 88 వేలు అద్దె చెల్లించడంతో పాటు సాయుధ పోలీసులు విధులు నిర్వహించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి తెలిసింది. నూతన పోలీసు సాయుధ దళ భవనం నిర్మాణం అసంపూర్తిగా ఉన్న విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్‌లి ప్రత్యేక చొరవ తీసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్ తో చర్చించారు. కలెక్టర్ నిధులనుండి 10 లక్షల రూపాయలు మరియు పెబ్బేరు షుగర్ ఫ్యాక్టరీ 2లక్షల 50వేల రూపాయల సహకారంతో సాయుధ దళ కార్యాలయ నూతన భవనం యొక్క మిగతా నిర్మాణం పూర్తి చేయించారు. అత్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి సాయుధ పోలీసు అధికారులకు,సిబ్బందికి కానుకగా ఏప్రిల్ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి " డా" జితేందర్ ఐపీఎస్ తో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా గురువారం రోజు పోలీసు సాయిధ దళ కార్యాలయ అధికారులు, సిబ్బంది పోలీసు సాయిధ దళ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవతో చూపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్ సిబ్బంది, తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్పీ ని శాలువాతో సన్మానించారు. ఎస్పీ సన్మాన కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పి, వీరారెడ్డి, వనపర్తి జిల్లా ఇన్చార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత వాహనాలకూ హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్లు తప్పనిసరి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




2019 ఏప్రిల్ కంటే ముందు రిజిస్ట్రేషన్ అయినవాటికీ అమలుఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
సెప్టెంబర్ 30 వరకు గడువు. సియామ్ పోర్టల్ లో బుక్చేసుకునేలా వెసులుబాటు
ఆ తర్వాత హెచ్ఎస్ ఆర్పీ లేని వెహికల్స్పై కేసులు
హైదరాబాద్ రాష్ట్రంలో 2019 ఏప్రిల్ 1కి ముందు రిజిస్ట్రేషన్ అయిన పాత వెహికల్స్కు హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లను హెచ్ఎస్ఆర్పీ,సర్కారు తప్పనిసరి చేసింది. ఈ మేరకు సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. 2019కి ముందు తయారైన వాహనాలకు హెచ్ఎస్ఆర్పీ అమర్చేందుకు 2025, సెప్టెంబర్ 30 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. సుప్రీంకోర్టు 2024 నవంబర్ 4న ఇచ్చిన తీర్పు డబ్ల్యూపీ నెం.13029/1985, ఆధారంగా.. కేంద్ర రోడ్డు రవాణా శాఖ నిబంధనలను అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ప్రతిపాదనలతో కూడిన ఈ జీవోలో వాహన తయారీ దారులు, డీలర్లు, హెచ్ఎస్ఆర్పీ తయారీ సంస్థలు, వాహన యజమానులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. వాహన యజమానులు సియామ్ పోర్టల్ (%ఒఒఒ.ంఖుఎ.అఅ%) ద్వారా హెచ్ఎస్ఆర్పీ బుక్ చేసుకోవాలని, రూ.320 నుంచి రూ.860 వరకు ఫీజు చెల్లించాలని ఆదేశించారు. టూ వీలర్స్కు రూ.320-380, ఫోర్ వీలర్స్కు రూ.590-700, కమర్షియల్ వెహికల్స్కు రూ.600-800 ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో వాహన తయారీదారులు, డీలర్లు హెచ్ఎస్ఆర్పీని పెట్టేందుకు అధీకృత తయారీ సంస్థల నుంచి మాత్రమే సేకరించాలని, షోరూమ్స్లో ధరల వివరాలు ప్రదర్శించాలని సూచించారు. అమర్చిన తర్వాత ఫొటోలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని, వినియోగదారుల ఫిర్యాదులను మూడు రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. లేకపోతే డీలర్లు, తయారీ సంస్థలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
పోర్టల్స్ను సమర్థవంతంగా నిర్వహించాలి:
సియామ్‌తో కలిసి హెచ్ఎస్ఆర్పీ తయారీదారులు పోర్టల్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, రోజువారీ నివేదికలను ట్రాన్స్‌పోర్ట్ శాఖకు సమర్పించాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. గడువు 2025 సెప్టెంబర్ 30 తర్వాత హెచ్ఎస్ఆర్పీ లేని వెహికల్స్పై మోటార్ వెహికల్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని, ట్రాఫిక్ పోలీసులు, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీలు, పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్లు హెచ్ఎస్ఆర్పీ లేని వాహనాలకు సర్టిఫికెట్లు జారీ చేయకూడదని ఆదేశించారు.

# కనిగిరి మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం


ఉదయం, కనిగిరి



కనిగిరి మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనే ముఖ్య ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్జీవో కాలనీ ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పనపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజీ కాలువల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ కాలువలు లేని చోట వాటి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా పట్టణంలోని గార్లపేట రోడ్డు నుండి ఎన్జీవో కాలనీలోని అంగన్వాడి కేంద్రం వరకు డ్రైనేజీ కాలువ అవసరమని స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చారని, స్థానికుల వినతి మేరకు డ్రైనేజీ కాలువను నిర్మించి, అనంతరం అక్కడ సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపడతామన్నారు. మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పట్టణంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, సానిటరీ సెక్రటరీ రహంతుల్లా, మేస్త్రీలు రత్తయ్య ,సుధాకర్ , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటి దొంగని ఈశ్వరుడు కూడా పట్టుకోడు..?

సత్యసాయి జిల్లా, ఉదయం న్యూస్




సత్యసాయి జిల్లా పెనుకొండ ప్రాంతంలో కియా కార్ల తయారీ సంస్థల్లో దొంగతనం కలకలం.
కియా కార్ల తయారీ సంస్థలో సుమారుగా 900 వందల కార్ ఇంజిన్స్ మాయం, కియా కార్ల ఇంజిన్స్ మాత్రమే మాయం కావడంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి అంటు పోలీస్ స్టేషన్లు పిర్యాదు చేసిన కియా యజమాన్యం.
సుమారుగా ఐదు సంవత్సరాల నుండి కార్ ఇంజిన్స్ మాయం అవుతున్న నిద్ర మత్తులో కియా యజమాన్యం.ప్రతి రోజూ దినచర్యలో భాగంగా డేటా షీట్ చూసిన తర్వాత బయటకు వచ్చిన భారీ స్కాం.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తప్పుడు పత్రాలతో కార్ ఇంజిన్స్ మాయం చేసారు అంటు గుస గుసలు.రోజుకు రోజు డేటా ఎంట్రీలో తప్పుడు సమాచారం ఇస్తూ సుమారుగా 900 వందల కార్ ఇంజిన్స్ మాయం చేసిన కియా యజమాన్యం ఇంటి దొంగలు.అత్యంత రహస్యంగా విచారణ జరపాలని కోరిన కియా యజమాన్యం, అలాంటి విచారణ జరగదు పిర్యాదు చేస్తేనే విచారణ చేస్తాం అంటు పోలీసులు వివరణ. కియా కార్ల తయారీ సంస్థల్లో అంత సెక్యూరిటీ ఉన్న కార్ల ఇంజిన్స్ మాయం అవడంతో తలలు పట్టుకుంటున్న యాజమాన్యం.కియా యజమాన్యంలో ఆ ఇంటి దొంగలు దొరుకు తారా వారి వెనుక ఎవరు ఆ దొంగలు.

# బాల్య వివాహాలను... ఆరికడదాం.


డుంబ్రిగూడ ఏప్రిల్ 10 ఉదయం న్యూస్ )



మండలంలోగల కొల్లాపూటు పంచాయితీ పరిధిగల బిట్రగండ, నందివలస,మున్నిగూడ గ్రామాల యూత్ సభ్యులకు, కిషోర్ బాలికలకు బుధ గురువారం రెండు రోజులు పాటు డీకే ఆస్ట్రియా గిరి వికాసం ప్రాజెక్టులో భాగంగా నేచర్ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్స్ జె. సింహాచలం, కొండప్ప, కావ్య, హిమ బిందు, ముత్తి, సమన్వయంతో గ్రామాలలో ఉన్న యువతి యువతకు బాల్య వివాహాల వల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అలాగే కొండప్ప మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేసుకుంటే చట్టరిత్యం నేరం అన్నారు. బాల్య వివాహాలు జరగకుండా యూత్ కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. మత్తు పానీయాలకు,చెడు మార్గాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యం పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిట్రగండ అంగన్వాడి కార్యకర్త జె.అప్పలమ్మ, నందివలస అంగన్వాడీ కార్యకర్త జె. బాలమతి, ఉప సర్పంచ్ వి .భీమన్న, కమిటీ సభ్యులు కనకరాజు, శంకర్, యువతి యువత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ చర్యకు ప్రతిచర్య ఉంటుంది: జగన్

అమరావతి, ఉదయం న్యూస్



ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి కర్నూలు జిల్లా వైసీపీ నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ సమావేశం అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతీ చర్యకు, ప్రతిచర్య ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. చంద్రబాబు బంతిని ఎంత గట్టిగా కొడతాడో, అంతే వేగంతో అది పైకి లేస్తుందన్నారు. అధికారం ఉందని దురహంకారంతో ప్రవర్తిస్తే ప్రజలు కచ్చితంగా తిప్పికొడతారని, వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కూడా రాని పరిస్థితుల్లోకి వెళ్తారని మాజీ సీఎం వార్నింగ్ ఇచ్చారు.

# గుడ్ న్యూస్ హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాలకు చెక్




హైదరాబాద్ ప్రతినిధి, న్యూస్

హైదరాబాద్ నగర వాసులకు మరో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది సిటీలో ఎక్కడా లేని విధంగా రెండు ఫ్లైఓవర్లపై నుంచి దీన్ని చేపట్టారు. గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం తుదిదశకు చేరుకుంది. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా రూ.200 కోట్లతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.
శరవేగంగా పనులు:
ఐటీ కారిడార్‌లో వాహనదారులకు త్వరలో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ఎస్ఆర్డీపీ ప్రాజెక్ట్ ద్వారా శిల్పా లేఅవుట్ ఫేజ్ 2 పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. గచ్చిబౌలి అవుటర్ రింగ్ రోడ్డును మొదలుకుని కొండాపూర్ వరకు దాదాపు 1.2 కిలోమీటర్ల మేర చేపట్టిన ఫ్లైఓర్ నిర్మాణ పనులు దాదాపుగా 90 శాతం పూర్తి అయ్యాయి. వచ్చేనెలలో ఈ ఫ్లైఓవర్‌ను ప్రారంభించేందుకు ఇప్పటికే జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 1.2 కిలోమీటర్ల మేర, 24 మీటర్ల వెడల్పుతో ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతోంది. రాత్రి, పగలు ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి. కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ట్రాఫిక్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు.
ఫ్లైఓవర్ ప్రత్యేకత:
ఈ ఫ్లైఓవర్ మల్టీలెవల్ ఫ్లైఓవర్. కింద రెండు ఫ్లైఓవర్లు ఉండగా, దాని పైనుంచి మూడో ఫ్లైఓవర్‌ను నిర్మించారు. గతంలో ఉన్న గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్ కింద ఉండగా, దాని మీద శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉంటుంది. దానిపై ఫేజ్ 2 ఫ్లైఓవర్‌ను కొత్తగా నిర్మించారు. ఈ ప్రాజెక్టును అత్యాధునికమైన టెక్నాలజీని ఉపయోగించి ఇంజనీరింగ్ నిపుణులు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు.
ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి వచ్చే వాహనాలు గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్‌లో గంటల తరబడి నిరీక్షించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లాల్సి ఉంటుంది. దీంతో ఈ కొత్త ఫ్లైఓవర్ అందుబాటులో వస్తే ఆ వాహనాలు అన్నీ ఈ ఫ్లైఓవర్ మీదుగా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి దాదాపు మూడేళ్లు అవుతున్నప్పటికీ పనుల్లో పురోగతి రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఫ్లైఓవర్ పనులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. గడిచిన ఏడాది వ్యవధిలోనే ఈ ఫ్లైఓవర్ పనులు శరవేగంగా ముందుకు సాగాయి.

# నరసాయపల్లి గ్రామంలో గల ఐకేపీ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సెంటర్ సిబ్బందితో మాట్లాడి అకాల వర్షాలు వస్తే రైతులు ఇబ్బంది పడతారని మండల కేంద్రం లో నుండి టార్పాలిన్ కవర్ లు తెచ్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల కి అధిక ప్రాధాన్యత నీస్తూ బోనస్ కూడా ప్రకటించినందున సన్న బియ్యం ఎవరు కూడా దళారుల చేతికి వెళ్లకుండా ప్రభుత్వ వరిధాన్య కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధరతో పాటు బోనస్ సైతం పొందాలని రైతులకు తెలిపారు. సెంటర్ చుట్టుపక్కల హార్వెస్టింగ్ అవుతున్న వరిదాన్య వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు.ఈ కేంద్రంలో తేమ శాతం రాగానే సన్న, దొడ్డు రకం వరి ధాన్యం లోడ్ చేసేటప్పుడు వేరువేరుగా ఏలాంటి పొర పాట్లు తావివ్వకుండా వరి ధాన్యం సాధ్యమైనంత వరకు సపరేట్ వాహనం లోనే లోడ్ చెయ్యాలని సూచించారు. మిల్లర్ సైడ్ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ధాన్యం తూకం లో ఎలాంటి పొర పాట్లు తావివ్వకుండా, తాలు తీసే యంత్రంలో క్లీనింగ్ చేశాకే లోడ్ చెయ్యాలని ఆదేశించారు. సెంటర్లో గన్ని బ్యాగ్ లు, సుతి ల్ ధారాలు, వేయింగ్ మిషన్స్, వేసవికాలం దృష్ట తాగునీటి వసతి ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అకాల వర్షం, వడగండ్ల వాన వల్ల నష్టపోయిన పంటల ప్రాథమిక వివరాలను అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎంపీడీవో, సెంటర్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

# కార్యదీక్షతో సీతారాముల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయండి..!

### కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### జేసీ అదితిసింగ్ తోకలిసి కల్యాణ వేదిక వద్ద విధుల నిర్వహణపై సంబందిత అధికారులతో సమీక్ష, శిక్షణా కార్యక్రమం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**







ప్రతి ఒక్కరూ కార్యదీక్షతో విధులు నిర్వర్తించి, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. జేసీ అదితిసింగ్ సింగ్ తో కలిసి శ్రీ కోదండరామస్వామివారి కల్యాణోత్సవ విధుల నిర్వహణపై సంబందిత లైజన్ అధికారులకు ఒక్కరోజు శిక్షణలో భాగంగా వారికి కేటాయించిన అంశాల్లో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 121 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 క్యూయేస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశామన్నారు. కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టామన్నారు. నడిచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 ప్రాంతాలలో ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో పానకం, మజ్జిగ, చలివేంద్రం, వాటర్ కూలర్లు, పోలీస్, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీ కోదండరామస్వామివారి ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు భక్తులు చల్లని వాతావరణంలో నడిచేందుకు వీలుగా నీటి పిచకారి యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా 21 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది భక్తుల సౌలభ్యం కొరకు అత్యాధునిక టెక్నాలజితో స్క్రీన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయం, కల్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో 38 వివిధ దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు, భక్తులు సులువుగా గుర్తించేదెలా టీటీడీ వారితో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రత్యేక సదుపాయాలను.. ఒక క్రమపద్ధతి ప్రకారం కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులు సద్వినియోగం చేసుకునేలా చూసుకోవాల్సిన బాధ్యత.. లైజన్ అధికారులదే అని జిల్లా కలెక్టర్. అధికారులకు సూచించారు.ఎక్కడా

కూడా ఎటువంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సామర్ధవంతంగా

పూర్తి చేయాలన్నారు. సంఘటనలు జరుగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను

నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడపజమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, పలువురు ఎస్డీసీలు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారాముల కల్యాణోత్సవ ముందస్తు భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 11 వ తేదీ న జిల్లాకు రానున్న నేపధ్యంలో ఒంటిమిట్టలో ముందస్తు భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఎస్పి అశోక్ కుమార్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఒంటిమిట్టలో అన్ని ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బసచేయనున్న టీటీడీ అతిధి గృహాన్ని పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం శ్రీరాముని ఆలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొను ప్రాంతాల కార్యక్రమాలను పరిశీలించారు.అనంతరం ఆలయ రంగ మండపం, అంతరాలయాలను పరిశీలించారు. అనంతరం కళ్యాణ మహోత్సవం జరిగే ప్రాంతంలోని మండపాన్ని, వివిఐపి గ్యాలరీలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలను జారీ చేశారు. . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.....ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణం పురస్కరించుకుని.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు జిల్లాలో పర్యటించనున్నారన్నారు.భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కడప ఎయిర్ పోర్టు, ఒంటిమిట్ట టీడీపీ అతిథి గృహం వద్ద ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కళ్యాణ మహోత్సవానికి దాదాపుగా 70వేలు మంది భక్తులు రానున్నట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవం జరిగే ప్రాంగణంను దాదాపుగా 147 క్లస్టర్లు ఏర్పాటు చేసి ఒక్కొ క్లస్టర్లో 500 మంది భక్తులు కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమాచారంలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు పక్కాగా ఉండేలా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు. అలాగే ఎమర్జెన్సీ టీం అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు.అలాగే దాదాపు 2500 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సీసీ కెమెరాలు డ్రోన్ ల ద్వారా నిఘ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఉన్న వారందరూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఎల్ ఇంచార్జీ అడిషనల్ ఎస్పి రమణ,టిటిడి జేఈవో వీరబ్రహ్మం,ఏఆర్ అడిషనల్ ఎస్పి రామయ్య,అడిషనల్ ఎస్పి ప్రకాష్ బాబు,కడప ఆర్డిఓ జాన్ ఇర్విన్ , జమ్మలమడుగు ఆర్డిఓ చంద్ర మోహన్,డీఎస్పీ రాజ్ కుమార్ ,రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.సాయంత్రం కళ్యాణ వేదిక వద్ద మరో సారి ఏర్పాట్లపై జేసీ అదితి సింగ్ తో కలిసి జిల్లా ఆయా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ డ్రిల్ కు సంబంధించి అధికారులకు తగు సూచనలు చేశారు.అగ్నిమాపక, వైద్య ఆరోగ్య,రెవెన్యూ,పోలీస్ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సెక్టార్ అధికారులను ఆదేశించారు.గ్యాలరీలు,జనరేటర్ ఏర్పాటు చేసిన ప్రాంతం,కంట్రోల్ రూమ్స్, వీఐపీ ఎంట్రీ మార్గాలను, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నాగరాజు, జిల్లా అగ్నిమాపక ధర్మారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**2 వేల మంది కి పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు ... బందోబస్తు విధుల్లో నలుగురు అదనపు ఎస్.పిలు, 25 మంది డి.ఎస్.పి లు, 73 మంది సి.ఐ లు, 177 మంది ఎస్.ఐ లు, 1700 మంది పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 11న శుక్రవారం నిర్వహించనున్న సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. రెండు వేలకు మంది పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బందోబస్తు విధుల్లో నలుగురు అదనపు ఎస్.పిలు, 25 మంది డి.ఎస్.పి లు, 73 మంది సి.ఐ లు, 177 మంది ఎస్.ఐ లు, 1700 మంది పోలీసు సిబ్బంది ఉంటారని ఎస్.పి తెలిపారు. బుధవారం కడప నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్.పి గారు బందోబస్తు విధుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ఏ.ఆర్ సిబ్బందికి బందోబస్తు ప్రణాళిక పై దిశా నిర్దేశం చేశారు. శ్రీ సీతారాముల కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. శ్రీ కోదండ రామాలయం, కళ్యాణ వేదిక, పార్కింగ్, టి.టి.డి గెస్ట్ హౌస్ తదితర ప్రాంతాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. గ్యాలరీ, వి.వి.ఐ.పి ప్రవేశ మార్గం, వి.ఐ.పి ప్రవేశ మార్గం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తత తో ఉండాలన్నారు. బాంబు డిస్పోజల్ టీమ్, స్పెషల్ పార్టీ సిబ్బందికి జిల్లా ఎస్.పి గారు పలు సూచనలు చేశారు. సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు.

వేసవి నేపథ్యంలో ఎండ వేడిమి నుండి ఆరోగ్యాన్ని కాపాడుకు నేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి గారు సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షించేలా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి గారు దిశా నిర్దేశం చేశారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు గారు, అదనపు ఎస్పీ (ఏ.ఆర్) బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాస రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్, శివరాముడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సైనిక పాఠశాలల తరహాలో పోలీసుల పిల్లలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రాజెక్టులో భాగంగా మంచిరేవులలో తొలి స్కూల్ ను సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఉదయం ప్రారంభించారు. విద్యాసంస్థ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, పోలీస్ ఉన్నతాధి కారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి స్కూల్ లో ఏర్పాట్లను పరిశీలించారు.50శాతం సీట్లు పోలీసు పిల్లలకే:ఈ స్కూల్ లో అమరులైన పోలీసుల పిల్లలకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆ తరువాత సర్వీసులో ఉన్న కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ ల కుటుంబాల పిల్లలకు 50శాతం సీట్లు కేటాయించారు. మరో 50శాతం సీట్లు స్థానికులకు కేటాయించారు.

ఓపెన్ కేటగిరీ విధానంలో సీట్లు అందుబాటులో ఉంటాయి. 1 నుంచి 5 తరగతుల్లో అడ్మిషన్ల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ వైఐపీఎస్,వెబ్సైట్లో అప్లయ్ చేసుకోవచ్చు. ప్రతి క్లాసులో 40 సీట్లు ఉంటాయి. 5 తరగతుల్లో కలిపి మొత్తం 200 సీట్లు ఉంటాయి. అందులో 100 సీట్లు పోలీసు సిబ్బంది పిల్లలకు ఉంటాయి. మిగతావి ఇతర పిల్లలకు కేటాయించారు.సైనిక పాఠశాలల తరహాలో పోలీసుల పిల్లలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రాజెక్టును తీసుకొచ్చింది. అంతర్జాతీయ ప్రమాణాల తో ఈ స్కూల్ లో విద్యా బోధన ఉంటుందని తెలుస్తోంది. అయితే,ఈ స్కూల్ లో ఫీజులు రీజనబుల్ గా ఉంటాయి. అంతర్జాతీయ స్థాయి విద్య, సీబీఎస్సీ సిలబస్ ఉంటాయి క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తారు.

# సబర్మతి నదిని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..

**ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



అధికారుల తో కలిసి సబర్మతి నదిని పరిశీలించారు సబర్మతి మాదిరి మూసి అభివృద్ధి కి చేసే అంశాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్.

త్వరలోనే పార్టీలకు అతీతంగా జీహెచ్ఎంసీ మేయర్, హైదరాబాద్ లో ఉన్న 150 మంది కార్పొరేటర్లు సబర్మతి స్టడీ టూర్ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి

సబర్మతి నది మాదిరి ముసి పునరాభివృద్ధికి ఫేజ్ -1 కింద బాపు ఘాట్ వరకు చేసే అభివృద్ధి పై స్టడీ టూర్ ద్వారా పరిశీలించనున్న జిహెచ్ఎంసి బృందం.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుళ్లు కుటుంబాలకు పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత నుండి వచ్చిన

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




పోలీస్ కుటుంబాలకు అండగా భద్రత స్కీమ్ విధినిర్వహణలో మృతిచెందిన పోలీసులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుంది.

2024 డిసెంబర్ నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పరంధాములు, వెంకటేష్ కుటుంబ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున అందవలసిన బెనిఫిట్స్ లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ భద్రత నుండి వచ్చిన ఒక్కొక్క కుటుంబానికి 16 లక్షలు మొత్తం 32 లక్షల రూపాయల చెక్కులను ఇరువురి కుటుంబ సభ్యులకు అందజేసిన పోలీస్ కమిషనర్ తదనంతరం వాళ్ళ కుటుంబ ఆర్థిక పరిస్థితి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ప్రతి పైసను జాగ్రత్తగా పిల్లల పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. విధినిర్వహణలో మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు డిపార్ట్మెంట్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. పరంధాములు, వెంకటేష్ కుటుంబ సభ్యులకు రావలసిన మరికొన్ని బెనిఫిట్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, బి సూపరింటెంట్ అలీషా నిమ్మల ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ రవిరాజు, సీసీ నితిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి మండలం అంజనగిరి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్త చింతకుంట హరికృష్ణ యాక్సిడెంట్స్, బుధవారం రోజున 2-04-2025 న మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని, తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . ఈ రోజు ఉదయం గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వెంట, నాయకులు, మాధవరెడ్డి ,దేగ మహేశ్వర్ రెడ్డి, నరేష్, చిట్యాల రాము ,మాజీ,ఉపసర్పంచ్ ధర్మేందర్ ,గ్రామ అధ్యక్షులు రాజు ,యూత్ అధ్యక్షులు యాదగిరి ,నాయకులు రమేష్, రాము, దేవకుమార్, కుర్మయ్య ఆంజనేయులు,వాసుదేవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# గుత్తేదారుల కోసం కాంగ్రెస్ నాయకులు 1800కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుండి నల్లగొండకు నీళ్ల తరలింపు.



**ఉదయం న్యూస్ వనపర్తి**

గుత్తేదారుల కోసమే రైతులను నష్టపరుస్తూ గొల్లపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన.కల్వకుర్తి,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల అనుసంధానంతో కరువు పారద్రోలినాము.ఉమ్మడి జిల్లా ప్రయోజనాలు కాపాడలేని మంత్రి జిల్లా శాసన సభ్యులు బాధ్యత వహించాలి.ఏదుల మండల రజతోత్సవ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశం ఎదుల మండల కేంద్రంలో కార్యకర్తల కోలాహలం, మహిళల స్వాగతాలతో ఘనంగా జరిగింది.ఇట్టి సమావేశములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్ర సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. ఉమ్మడి జిల్లాకు తలమానికంగా ఏదుల రిజర్వాయర్ కె.సి.ఆర్ ఆశీర్వాదంతో పూర్తి చేసినామని అదేవిధంగా కల్వకుర్తి,పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల అనుసంధానంతో కరువు పారద్రోలవచ్చని 600కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేసివుంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేదని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లాలోని 2లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి 100కోట్లతో %జుఫ్వఎ% రిజర్వాయర్ నుండి మేడికొండ వాగు ద్వారా దిండికి నీళు తరలించి 2లక్షల ఎకరాలకు సాగు నీళ్ళు ఇవ్వవచ్చని కానీ అవగాహన లేక కేవలం కమీషన్ల కోసం ఏదుల రిజర్వాయర్ నుండి రైతుల భూములకు నష్టం కలిగిస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ 1800కోట్లతో ప్రతిపాదనలు రూపొందించడం దుర్మార్గమైన చర్య అని ప్రజలు తిరగబడి ఈ ప్రతిపాదనకు అడ్డంపడాలని పిలుపునిచ్చారు. ఏదుల మండలాన్ని తెచ్చింది నేనైతే


మంది చేసిన పనులకు కాంగ్రెస్ నాయకులు మంగళారతులు పడుతున్నారు.ఎదుల మండలాన్ని పట్టుబట్టి కె.సి.ఆర్ ని ఒప్పించి తెచ్చింది ముమ్మాటికి తానేనని అవగాహన లేని నాయకులు %వీగా.ణ.నా%. కార్యాలయం స్థానికి ప్రజాప్రతినిధుల కాలపరిమితి ముగిసిన తర్వాత ఏర్పాటు అవుతుందన్న కనీస జ్ఞానం లేని కాంగ్రెస్ వాళ్ళు తాము మండలం తెచ్చినామని చెప్పడం సిగ్గుచేటు అని మంచిచేసే కె.సి.ఆర్ ని మరచి మాయమాటలు చెప్పే రేవంతును నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రస్థానం భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి ప్రజలు తమ ఇంటి పండుగగా బావించి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు .

ఉదయం న్యూస్



# ప్రజల ముంగిళ్ళకే ప్రభుత్వ పథకాలు

రాయచోటి ,ఏప్రిల్ 10:(ఉదయం ప్రతినిధి)



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూగతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి పోయాయి కానీ ప్రజల గురించి పట్టించుకునే నాధుడే లేరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజాసేవకే తన సమయాన్ని కేటాయించి ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

గతంలో ప్రభుత్వ పథకాలు పొందాలంటే ప్రజలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కులమత, ప్రాంత బేధాలు లేకుండా పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు ప్రజల ముంగిటికే తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

గత ప్రభుత్వంలో అనర్హులకు పెన్షన్లు మంజూరు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ప్రభుత్వం ఏర్పడిన 9, నెలల కాలంలోనే నిజమైన లబ్ధిదారులను గుర్తించి ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ప్రజల సుఖసంతోషాలు కోరే మన ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే వారి సమస్యలు పరిష్కరించడం జరిగింది.రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి రామాపురం మండలం, సుద్దమల్ల గ్రామం, చింతలవాండ్లపల్లెలో శ్రీరామచంద్ర సీతా లక్ష్మణ,ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులకు మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ మండపంలో మంత్రికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారుఈ సందర్భంగా రామాపురం మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచి గడుకోట కిరణ్ కుమార్ రెడ్డి, పరుగులు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రామాపురం మండలం, బయరెడ్డిగారిపల్లి సర్పంచ్ గడికోట కిరణ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రివర్యులు బైరెడ్డిగారి పల్లె అభివృద్ధికి సంబంధించి పలు విషయాలు ఆయనతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులకు బైరెడ్డి గారి పల్లె ప్రజలు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ ఓపికగా విన్న మంత్రి అక్కడికక్కడ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ప్రజల సమస్యలు పరిష్కరించడం జరిగింది.

దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రామాపురం మండలం బైరెడ్డిగారిపల్లెలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డితో కలిసి 16.80 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరామాపురం మండలంలో ప్రతివీధికి సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి మండలాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఈ మండలంలో పలు సమస్యలు ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకోలేదని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి సహకారంతో మండలాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రామాపురం మండలంలో అన్ని మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బైరెడ్డిగారిపల్లె ప్రజలు రామాపురం మండలంలో మంచినీటి సమస్య అధికంగా ఉందని, శాశ్వత మంచినీటి సమస్యకు చర్యలు చేపట్టాలని మంత్రివర్యులను కోరారు. మరియు మండలంలో అర్హులైన వారందరికీ వికలాంగుల పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయాలని మంత్రివర్యులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.అనంతరం మంత్రివర్యులు రిబ్బన్ కట్ చేసి సిమెంటు రోడ్డు ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడుకోట కిరణ్ కుమార్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రామాపురం మండలంలోని మాజీ ఎమ్మెల్యే గడిగోడ ద్వారకనాథరెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గడికోట ద్వారకనాథ్ రెడ్డి పూల బొకే అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రివర్యులు రామాపురం మండలాభివృద్ధి గురించి పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం

రాయచోటి పట్టణంలోని చిత్తూరు రింగ్ రోడ్డుఎస్.ఆర్ కల్యాణమండపం పక్కన స్వర్గీయ శివాజీ మొహబూబ్ బాషా టిడిపి సీనియర్ నాయకుని కుమారుడు నహవిల్ గారి నూతన %వీ:ా% షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చక స్వాములు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# బీసీలకు50 పర్సెంట్ రిజర్వేషన్సాధించేవరకు పోరాడుదాంపూలే అంబేడ్కర్ జయంతి సభను జయప్రదంచేద్దాం

ఉదయం న్యూస్ వనపర్తి .



మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా ఈరోజు హైదరాబాదులో ఎల్బీనగర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే రిజర్వేషన్లు కల్పించాలనిబీసీలకు 50%శాతం డిమాండ్ చేద్దాం మహాత్మ మహాత్మ జ్యోతిరావు పూలే198వ జయంతి మరియు 134వ జయంతి స్థలము బాబు జగజీవన్ రావ్ భవన్ కొత్తపేట హైదరాబాద్ లో నిర్వహిస్తున్నాం బిసి బహుజన యువత యువకులు మహిళలు రైతులు కూలీలు నిరుద్యోగులు విశ్రాంతి ఉపాధ్యాయులు విద్యార్థులు మేధావులు నిరుద్యోగులు ఉద్యోగులు రచయితలు కళాకారులు అందరు కలిసి కట్టుగా రావాలి ప్రతి గ్రామంలో ఉన్నబిసి బహుజన యువత యువకులు మహిళలు రైతులు సైతం శాసించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు మహిళలు సైతం వ్యాపార రంగంలో రాజకీయ రంగంలో ఉద్యోగ రంగంలో ఆర్థికంగా బలోపేతం కావాలి ప్రస్తుతం మన బతుకులు మార్పు కోసం ఎదురు చూస్తున్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేద్దాం రండి కదలి వచ్చి ముందడుగు

వేయాలి ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా రావాలి అని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ

సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ కోరారు మహిళలు తమ వంతు కృషి చేద్దాం రండి .

# ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

**న్యూఢిల్లీ:** ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచుకోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నందున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ది చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు

కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే

తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అలాగే పండిన పంటలను ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వాలి.

# వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శ్రీ మహావీర్ జయంతి కార్యక్రమం ఘనంగా జరుపుకోవడం జరిగింది.



ఉదయం న్యూస్ వనపర్తి.

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారంశ్రీ మహావీర్ జయంతి సందర్భంగా వారి జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి నియోజకవర్గం లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాజీ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ కలిసి శ్రీ మహావీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందిశ్రీ మహావీరుడు 36వ ఏటా సన్యాసాన్ని స్వీకరించిన వర్ధమానుడు 12 ఏళ్ల పాటు తపస్సు చేసిన మహావీరుడిగా జైనమత ప్రచారకుడయ్యాడు అప్పటికే జైన మతానికి 23 మంది తీర్థంకారులుగా ఉన్నప్పటికీ మహావీరుడు బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఆ మతానికి సంబంధించిన వివరాలు వెలుగు చూశాయి 32 ఏళ్ల పాటు అహింస ధర్మంతో మాట ప్రచారం జరిపిన మహావీరుడు వర్ధమాన మహావీరుని చల్లని దీవెనలతో మీ జీవితం శాంతి సౌఖ్యాలతో ప్రకాశించాలని కోరుకుంటూ మహావీర్ జయంతి శుభాకాంక్షలుఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు: హరీష్ రావు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు హరీశ్ కంచె చేను మేసినట్లు రేవంత్ సర్కార్ బుల్డోజ్ చేస్తోందని,బి ఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. కంచ గచ్చిబౌలి భూముల్లో వేల సంఖ్యలో చెట్లు నరుకుతుంటే ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చెట్లు కొట్టడానికి పిఎస్ లో దరఖాస్తు చేసింది. దరఖాస్తే నేరపూరితమైంది. చెట్లు నరకడానికి ఫారెస్టు అనుమతి ఉందా? పోలీసు రక్షణలో రాత్రింబవల్లు 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని మండిపడ్డారు.

# రేషన్ షాపుల్లో జాడలేని కందిపప్పు

ఉదయం న్యూస్ బ్రాహ్మణ కొట్కూర్




ఏప్రిల్ 10 రేషన్ కార్డులబ్ధిదారులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం గెలిచిన వెంటనే రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం, కందిపప్పు, పంచదారతో పాటు చిరుధాన్యాలు కూడా సరఫరా చేస్తామని తెలిపింది. బ్రాహ్మణ కొట్కూర్ గ్రామ%శీ% లో మొదట్లో కందిపప్పు తో పాటు జొన్నలు కొన్ని నెలలు పంపిణీ చేశారు. రేషన్ షాప్ ల దగ్గర నవంబర్లో కందిపప్పు పంపిణీ జరిగింది. నవంబర్ తర్వాత మండల వ్యాప్తంగా ఏప్రిల్ నెల దాకా కందిపప్పు ఇవ్వలేని పరిస్థితి ఉంది. దీంతో ఏప్రిల్ నెలలో కూడా బియ్యము, పంచదార మాత్రమే ఇవ్వనున్నారు. కొన్ని గ్రామాల్లో జొన్నల పంపిణీ కూడా జరగడం లేదు. ఎండియూ ఆపరేటర్లు కేవలం పంచదార, బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు ,మిగతా చిరుధాన్యాలు ఎందుకు పంపిణీ చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తుండడంతో, ఎండియు ఆపరేటర్లు, రేషన్ డీలర్లు మాకు ఇచ్చిన కోటాను మాత్రమే మేము పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కిరాణా షాపుల్లో కిలో కందిపప్పు ధర 165 రూపాయలు పలుకుతుంది. రేషన్ షాపుల్లో కిలో కందిపప్పు 67 రూపాయలకు మాత్రమే పంపిణీ చేసేవారు, గత నాలుగు నెలలుగా కందిపప్పు పంపిణీ చెయ్యకపోవడంతో రేషన్ కార్డుల లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొన్ని గ్రామాలలో ఎండియూ ఆపరేటర్ల స్థానంలో డీలర్లే రేషన్ పంపిణీ చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని కందిపప్పు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పౌరసరఫర అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ కులరాజకీయం ప్రమాదం!

కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్

నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి.

## మొబైల్ ఎగుమతులు 2 లక్షల కోట్లు.. ఐఫోన్లే అధికం



దిల్లీ: ఒకప్పుడు భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకునే వస్తువుల్లో మొబైళ్లు, స్మార్ట్‌ఫోన్‌లు అధికంగా ఉండేవి. ఇప్పుడు పరిస్థితి మారింది.విదేశాలకు స్మార్ట్‌ఫోన్‌లను భారీ సంఖ్య ఎగుమతి చేసే స్థితికి మన దేశం చేరుకుంది. ఆయా సంస్థలు తమ తయారీని చైనా వెలుపలికి తరలించడం, కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాల పథకం అమలు చేయడం మూలంగా దేశీయంగా మొబైల్ ఫోన్ల తయారీ, ఎగుమతులు గణనీయంగా పెరిగాయి.

2024-25 ఆర్థిక సంవత్సరంలో మొబైల్ ఎగుమతులు రూ.2 లక్షల కోట్లు దాటినట్లు కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. ఇందులో ఒక్క ఐఫోన్ సరఫరాల విలువే రూ.1.5 లక్షల కోట్లు అని పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 54 శాతం మేర పెరిగినట్లు వెల్లడించారు. భారత్ నుంచి ఎగుమతి అవుతున్న ఉత్పత్తుల్లో స్మార్ట్‌ఫోన్ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. గడిచిన 10 ఏళ్లలో ఎలక్ట్రానిక్ తయారీ ఐదు రెట్లు, ఎగుమతులు ఆరు రెట్లు మేర పెరిగినట్లు చెప్పారు. పీఎల్ఐ స్కీమ్ ద్వారా ఇది సాధ్యమైందన్నారు. దీనివల్ల పెద్ద సంఖ్యలో ఉద్యోగాలతో పాటు, దేశీయ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు సప్లయ్ చైన్‌లో భాగస్వామ్యం అయ్యాయని పేర్కొన్నారు.

## పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం పెంపుతో రూ.32,000 కోట్ల ఆదాయం

దిల్లీ: పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 పెంచడంతో ప్రభుత్వానికి రూ.32,000 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ అంచనా వేశారు. సుంకం పెంపు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. 2024-25లో చమురు మార్కెటింగ్ కంపెనీలు రూ.41,000 కోట్లకు పైగా నష్టాలు చవిచూశాయని, ఎక్సైజ్ సుంకం పెంపుతో వచ్చిన నిధులను ఆ నష్టాలు పూడ్చుడానికి వినియోగిస్తామని అన్నారు. ప్రస్తుతం రూ.2 పెంపు రూపేణ వచ్చే వసూళ్లు కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియాకు వెళ్తాయని, అనంతరం వీటిని చమురు మార్కెటింగ్ కంపెనీలకు బదిలీ చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదిస్తుందని వివరించారు. సరైన సమయంలో నగదు బదిలీ చేసేందుకు ఆర్థిక శాఖను చమురు శాఖ సంప్రదిస్తుందన్నారు. వంటగ్యాస్ సిలిండరు ధర రూ.50 పెంపు ద్వారా, రాయితీ ధరలపై ఇస్తున్న ఉజ్వల సిలిండర్ల వల్ల కలుగుతున్న నష్టాలను చమురు కంపెనీలు పూడ్చుకుంటాయని తెలిపారు.



## 1600 ఫోన్ నంబరు సిరీస్ వాడండి: సెబీ

వినియోగదారులకు వివిధ సేవలు అందించే నిమిత్తం, వాయిస్ కాల్స్ చేసేందుకు ప్రత్యేకంగా 1600తో ప్రారంభమయ్యే ఫోన్ నంబరు సిరీస్ వాడాల్సిందిగా తన నియంత్రణలోని సంస్థలకు సెబీ సూచించింది. మదుపర్లు మోసాలబారిన పడకుండా భద్రత కల్పించేందుకు, ఆర్థిక మోసాలను నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. మోసపూరిత ఉద్దేశంతో మదుపర్లకు ఫోన్ చేసే వ్యక్తులు, తమ గుర్తింపు దొరకకూడదనే ఉద్దేశంతో తరచు సాధారణ 10 అంకెల మొబైల్ ఫోన్ నంబరు వాడుతుంటారు. 1600 ఫోన్ నంబరు సిరీస్‌ను వాడటం వల్ల సెబీ నియంత్రణలోని సంస్థల నుంచే తమకు ఫోన్ కాల్ వచ్చిందని గుర్తించి, వాటికి మదుపర్లు స్పందిస్తారని సెబీ భావిస్తోంది. దీనివల్ల వాళ్లు ఆర్థిక మోసాల బారిన పడే అవకాశాలు తగ్గుతాయన్నది సెబీ ఉద్దేశం.

**'ఎక్స్' ఖాతా తెరిచిన సెబీ**

మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ సామాజిక మాధ్యమైన 'ఎక్స్' ప్లాట్‌ఫామ్‌పై తన అధికారిక ఖాతా తెరిచింది. J పేరుతో నిర్వహించనున్న ఈ ఖాతా ద్వారా తన నియంత్రణపరమైన ఆదేశాలు, సర్క్యులర్‌లు, పత్రికా ప్రకటనలను పంచుకోనుంది.

## సెమీకండక్టర్ వ్యాపారం కోసం సైయెంట్ అనుబంధ కంపెనీ

### రూ.860 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన ఐటీ, ఇంజినీరింగ్ సేవల సంస్థ సైయెంట్ లిమిటెడ్, సెమీకండక్టర్ల వ్యాపారంలో విస్తరించనుంది. దీనికోసం కొత్తగా అనుబంధ కంపెనీని ప్రారంభించింది. ఇప్పటికే సైయెంట్ కింద నిర్వహిస్తున్న సెమీకండక్టర్ ప్రాజెక్టులను ఈ అనుబంధ కంపెనీకి బదిలీ చేయడంతో పాటు.. విస్తరణ కోసం 100 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.860 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు కంపెనీ తెలిసింది. భవిష్యత్తులో మూలధన నిధులు సమీకరించే ఆలోచనా ఈ కంపెనీకి ఉంది.

కేంద్ర ప్రభుత్వ ఎంఈఐటీ (మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) శాఖ రూపొందించిన ప్రణాళిక ప్రకారం సెమీకండక్టర్ విభాగంలో బహుముఖ సామర్థ్యాలను సాధించాలనేది తమ లక్ష్యమని సైయెంట్ ఎండీ కృష్ణ బొదనపు వివరించారు. ఏఎస్ఐసీ టర్న్‌కీ, ఐసీ డిజైన్ సేవల విభాగంలో క్రియాశీలక పాత్ర పోషించాలనే లక్ష్యాన్ని సైయెంట్ సెమీకండక్టర్ నిర్దేశించుకున్నట్లు స్పష్టం చేశారు. సైయెంట్ సెమీకండక్టర్‌కు సుమన్ నారాయణ్ సీఈఓగా వ్యవహరిస్తారని తెలిపారు. భారీ విపణి: సెమీకండక్టర్లకు ప్రస్తుతం 600 బిలియన్ డాలర్ల మార్కెట్ ఉంది. 2032 నాటికి ఇది 2 లక్షల కోట్ల డాలర్లకు విస్తరిస్తుందని అంచనా. ఈ విభాగంలో అత్యంత వేగంగా విస్తరించే దశలో భారతదేశం ఉన్నట్లు సుమన్ నారాయణ్ అన్నారు.

# 1000 పాయింట్లకు పైగా లాభపడిన సెన్సెక్స్..





ముంబయి: ట్రంప్ టారిఫ్ దెబ్బతో గత సెషన్‌లో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు మంగళవారం పుంజుకున్నాయి. సుంకాల విషయంలో ప్రపంచ దేశాలతో అమెరికా చర్చలకు సిద్ధమన్న సంకేతాలతో ఆసియాతో పాటు మన మార్కెట్లూ రాణించాయి. ఈసారి ఆర్‌బీఐ నుంచి మరో 25 బేసిస్ పాయింట్ల వడ్డీ రేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు కూడా కలిసొచ్చాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఓ దశలో 1600 పాయింట్లకు పైగా రాణించగా.. నిఫ్టీ కూడా 22,600 ఎగువకు చేరింది. ఆఖర్లో అమ్మకాల కారణంగా లాభాలు కాస్త తగ్గుముఖం పట్టాయి.

ఉదయం సెన్సెక్స్ 74,013.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,137.90) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 74,859.39 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1089.18 పాయింట్ల లాభంతో 74,227.08 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 374.25 పాయింట్ల లాభంతో 22,535.85 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.86.27గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్ గ్రిడ్ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టైటాన్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 100, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్సులు కూడా 2 శాతం మేర లాభాల్లో ముగిశాయి.

ఇక, ఆసియా-పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడయ్యాయి. జపాన్ నిక్కీ 5.68 శాతానికి పైగా లాభపడగా.. హాంగ్‌కాంగ్, షాంఘై మార్కెట్లు ఒకటిన్నర శాతం లాభపడ్డాయి. సింగపూర్, తైవాన్, జకర్తా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభ అయ్యాయి. డోజోన్స్ ఫ్యూచర్స్ 2 శాతం మేర లాభాల్లో ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3020 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**కారణాలు ఇవీ..**

సుంకాలపై చర్చకు కొన్ని దేశాలు ముందుకొచ్చాయని ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపింది. ట్రంప్ కూడా కాస్త వెనక్కి తగ్గుతారనే అంచనాలున్నాయి. దీనివల్ల వాణిజ్య యుద్ధ ఆందోళనలు తగ్గుతాయనే సంకేతాలు సూచీల సెంటిమెంట్‌ను బలపర్చాయి.

చైనా, వియత్నాం తదితర దేశాలతో పోల్చితే ట్రంప్ సుంకాల వల్ల కలిగే నష్టం మనదేశానికి తక్కువనే అంచనాలు మదుపర్ల ఆందోళనలకు కాస్త ఊరటనిచ్చాయి.

అటు ముడిచమురు ధర తగ్గుముఖం పట్టడం కూడా మార్కెట్ల ర్యాలీకి ఓ కారణంగా మారింది. కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి.

ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. బుధవారం (ఏప్రిల్ 9న) నిర్ణయాలు వెలువడనున్నాయి. 25 బేసిస్ పాయింట్లు తగ్గించడం ద్వారా దేశీయంగా వృద్ధికి ఊతం లభిస్తుందని మదుపర్లు భావిస్తున్నారు.

అమెరికాలో 10 ఏళ్ల బాండ్ల రాబడులు కూడా ఫిబ్రవరితో పోలిస్తే 4.5 శాతం నుంచి 4.14 శాతానికి తగ్గాయి. 2 ఏళ్ల బాండ్ల రాబడులు సైతం 3.715 శాతానికి పడిపోయాయి. అమెరికా డాలర్ ఇండెక్స్ 102.92కి తగ్గడం వంటివి భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు పాజిటివ్‌గా మారాయి.

# ఇది ఆర్థిక అణు యుద్ధం

## ట్రంప్‌నకు నిపుణుల హెచ్చరిక



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవడమే మంచిదని ఆయన సూచించారు.

"ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అందువల్ల ఆర్థికమాంద్యానికి దారితీసే అవకాశాలున్నాయి. ఆర్థికవ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం వంటివి సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్రవ్యోల్బణం, ఆర్థిక లోటు, ఆస్తుల విలువలు గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయి. ఇవి స్వల్పకాలంలో కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయి" అని వెల్లడించారు.

ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు. "కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన సంబంధాలు కలిగిఉండడం ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచిది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలి" అని పేర్కొన్నారు.

**'ఆర్థిక అణు శీతాకాలం' : బిల్ అక్మెన్**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. దీనిని ఎకనామిక్ న్యూక్లియర్ వింటర్‌గా అభివర్ణించారు. సాధారణంగా అణుయుద్ధం తర్వాత నెలకొనే పరిస్థితులను న్యూక్లియర్ వింటర్‌గా పేర్కొంటారు.

ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయని అక్మెన్ అన్నారు. ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పు అని అభిప్రాయపడ్డారు. "ట్రంప్ ఆర్థికవేత్త కాదు. కాబట్టే ఆయన పాలసీ తయారీకి వీలుగా వీటిని గణించేందుకు సలహాదారులపై ఆధారపడ్డారు. తప్పుడు లెక్కల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థను కిందకు లాగుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార దిగ్గజాల విశ్వాసాన్ని ట్రంప్ కోల్పోయారు. ఆయన్ను నమ్మిన దేశం, ప్రజలు తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటారు. ఆయనకు ఓటేసింది ఇందుకోసం కాదు కదా.

మిత్రులు, శత్రువులపై భారీగా అసంబద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థిక యుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళుతున్నాం. టారిఫ్‌ల పాలసీ ఒక ఆర్థిక అణు శీతాకాలం. పెట్టుబడులు ఆపేలా, వినియోగదారుల వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయి" అని అక్మెన్ అభిప్రాయపడ్డారు. దీనిని పునరుద్ధరించడానికి కొన్ని దశాబ్దాలు పట్టొచ్చని పేర్కొన్నారు.

NATCO

## రూ.6 లక్షల మందు రూ.15,900 కే

### 'రిస్‌డిప్లామ్'ను విడుదల చేయనున్న నాట్కో ఫార్మా

హైదరాబాద్: స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ (ఎస్ఎంఏ) అనేది అరుదైన, ప్రాణాంతక వ్యాధి. కండరాలు బలహీనపడి, రోగులు నరకయాతన అనుభవిస్తారు. నరాలకు సంబంధించిన ఈ వ్యాధి వల్ల మనదేశంలో ప్రతి 8,000 మంది పిల్లల్లో ఒకరు చనిపోతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జన్యు లోపాల వల్ల పుట్టుకతో ఈ వ్యాధి వస్తుంది. పిల్లలకు, ఎస్ఎంఏ-1 వ్యాధి వల్ల ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. ఏడాది నుంచి నాలుగేళ్లలోపు వారి ప్రాణాలకూ ముప్పు ఎదురుకావచ్చు. రెండో దశ, ఆపై దశ వ్యాధిగ్రస్తులు నడవడమే కష్టమవుతుంది. పెద్దల్లో 4వ దశ వ్యాధి కనిపిస్తుంది. ఈ వ్యాధికి వినియోగిస్తున్న మందుల్లో రోష్ అనే బహుళ జాతి ఫార్మా కంపెనీ ఆవిష్కరించిన 'ఎవ్రిస్డీ' బ్రాండు ఇందులో ఒకటి. పిల్లలకు వారి బరువును బట్టి, ఈ మందును 6 - 31 బాటిళ్లు వినియోగించాలి. ఒక బాటిల్ (0.75 ఎంజీ/ఎంఎల్) పౌడర్ ఓరల్ సొల్యూషన్ ధర రూ.6 లక్షల వరకు ఉంది. ఇంత ధర భరించలేక ఎంతో మంది చికిత్స పొందలేకపోతున్నారు.

**జనరిక్ అయినందునే**

హైదరాబాద్‌కు చెందిన నాట్కో ఫార్మా దీనికి జనరిక్ ఔషధాన్ని ఆవిష్కరించింది. రోష్ ఔషధంతో పోలిస్తే, బాగా తక్కువ ధరకే ఈ మందును విక్రయించాలని నిర్ణయించింది. 'ఎవ్రిస్డీ'కి జనరిక్ ఔషధమైన 'రిస్‌డిప్లామ్'ను రూ.15,900 ధరకే దేశీయంగా అందుబాటులోకి తీసుకురావాలనేది తమ ఆలోచనగా నాట్కో ఫార్మా వెల్లడించింది.

## మహిళల వన్డే జట్టులో తెలుగమ్మాయి శ్రీచరణి



కడప ఏడురోడ్లు: తెలుగమ్మాయి శ్రీచరణి భారత మహిళల వన్డే జట్టుకు ఎంపికైంది. శ్రీలంకలో జరిగే ముక్కోణపు సిరీస్‌కు మంగళవారం ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో ఆమెకు చోటు దక్కింది. వైఎస్ఆర్ జిల్లాకు చెందిన శ్రీచరణి లెఫ్ట్‌ఆర్మ్ స్పిన్నర్, బ్యాటర్. ఈ ఆల్‌రౌండర్ ఇటీవల డబ్ల్యూపీఎల్‌లో ఢిల్లీ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించింది. జాతీయ జట్టుకు ఎంపికైన శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్ క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ నెల 27 నుంచి మే 11 వరకు జరిగే ముక్కోణపు సిరీస్‌లో దక్షిణాఫ్రికా మూడో జట్టు. జనవరిలో ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌కు విశ్రాంతి తీసుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ సిరీస్‌తో పునరాగమనం చేయనుంది.

## సురుచికి స్వర్ణం



బ్యూనస్‌ఎయిర్స్: షూటింగ్ ప్రపంచకప్ మహిళల 10మీ ఎయిర్ పిస్టల్‌లో భారత షూటర్ సురుచి సింగ్ స్వర్ణం సాధించింది. మంగళవారం ఎనిమిది మంది పోటీపడ్డ ఫైనల్లో 18 ఏళ్ల సురుచి.. 244.6 పాయింట్లు స్కోర్ చేసింది. టోర్నీలో భారత్‌కు ఇది మూడో స్వర్ణం. అంతకుముందు క్వాలిఫికేషన్ రౌండ్లో సురుచి 583 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. చైనా షూటర్లు కియాన్‌వి (241.9) రజతం, జియాంగ్ రాక్సిన్ (221.0) కాంస్యం నెగ్గారు. మను బాకర్ (574) 11వ స్థానంతో నిరాశపరిచింది. సైన్యం (572) 13వ స్థానంలో నిలిచింది.

# ప్రియాంశ్ మెరుపు శతకం



## చెన్నైపై పంజాబ్ గెలుపు

ముల్లాన్‌పూర్ : 8 ఓవర్లకే సగం పంజాబ్ జట్టు పెవిలియన్ చేరిపోయింది. అప్పటికి స్కోరు 85 పరుగులే. ఎట్టకేలకు చెన్నై పుంజుకుందని.. విజయానికి పునాది వేసుకుందని సంబరపడే ఉంటారు ఆ జట్టు అభిమానులు. కానీ ప్రధాన బ్యాటర్లను పెవిలియన్ చేర్చగలిగింది కానీ.. ప్రియాంశ్ ఆర్య అనే కుర్రాడిని మాత్రం ఆపలేకపోయింది సీఎస్కే. వీర విధ్వంసం సృష్టించిన ఈ కుర్రాడు.. కేవలం 39 బంతుల్లోనే శతకం బాదేసి చెన్నైకి పెద్ద షాకే ఇచ్చాడు. భారీ లక్ష్యం ముందుంటే ఒత్తిడికి చిత్తయ్యే చెన్నై.. ఈసారి కొంచెం గట్టిగానే పోరాడింది కానీ, ఓటమి వైపే నిలవాల్సి వచ్చింది. వరుసగా నాలుగో పరాజయం ఆ జట్టు ఖాతాలో చేరగా.. నాలుగు మ్యాచ్‌ల్లో పంజాబ్ మూడో విజయం సాధించింది.ఐపీఎల్-18ను విజయంతో ఆరంభించిన చెన్నై.. రెండో గెలుపు కోసం నిరీక్షిస్తూనే ఉంది. ఆ జట్టు వరుసగా నాలుగో మ్యాచ్‌లో ఓటమి పాలైంది. మంగళవారం భారీ స్కోర్లు నమోదైన మ్యాచ్‌లో పంజాబ్.. 18 పరుగుల తేడాతో సీఎస్కేను ఓడించింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (103బీ 42 బంతుల్లో 7ఐ4, 9ఐ6) మెరుపు శతకానికి.. శశాంక్ సింగ్ (52 నాటౌట్‌బీ 36 బంతుల్లో 2ఐ4, 3ఐ6) అర్ధసెంచరీ తోడవడంతో మొదట పంజాబ్ 6 వికెట్లకు 219 పరుగుల భారీ స్కోరు సాధించింది. చెన్నై బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45), అశ్విన్ (2/48) ఆకట్టుకున్నారు. ఛేదనలో డెవాన్ కాన్వే (69బీ 49 బంతుల్లో 6ఐ4, 2ఐ6), రచిన్ రవీంద్ర (36బీ 23 బంతుల్లో 6ఐ4) జట్టుకు అదిరే ఆరంభాన్నిచ్చినా.. శివమ్ దూబె (42బీ 27 బంతుల్లో 3ఐ4, 2ఐ6) కూడా సత్తా చాటినా.. చెన్నైకి ఓటమి తప్పలేదు. చివరి ఓవర్లలో పంజాబ్ (%ూబఅయిుఎ ఖఱఅస్త్రం%) కట్టుదిట్టమైన బౌలింగ్‌తో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. లోకీ ఫెర్గూసన్ (2/40), మ్యాక్స్‌వెల్ (1/11) సీఎస్కేను దెబ్బ తీశారు.

**అక్కడ్నుంచే మలుపు..:** భారీ ఛేదనల్లో తడబడే అలవాటున్న చెన్నైకి.. ఈ మ్యాచ్‌లో మంచి ఆరంభమే దక్కింది. ఓపెనర్లు కాన్వే, రచిన్ నిలకడగా ఆడడంతో పవర్‌ప్లేలో 59/0తో సీఎస్కే పటిష్ఠ స్థితిలో నిలిచింది. అయితే దూకుడుగా ఆడుతున్న రచిన్.. తర్వాతి ఓవర్లో (మ్యాక్స్‌వెల్) వేసిన తర్వాతి ఓవర్లో స్టంపౌటైపోయాడు. ఆ వెంటనే ఫెర్గూసన్.. కెప్టెన్ రుతురాజ్ (1)ను ఔట్ చేశాడు. అయినా చెన్నై మళ్లీ పుంజుకుంది. ఇంపాక్ట్ ప్లేయర్ దూబె వచ్చీ రాగానే షాట్లకు దిగడం, మరో ఎండ్‌లో కాన్వే కూడా దూకుడు పెంచడంతో సీఎస్కే లక్ష్యం దిశగా సాగింది. యాన్సెన్ వేసిన 14వ ఓవర్లో కాన్వే 4, 6 బాదగా.. దూబె ఓ సిక్సర్ కొట్టాడు. 14 ఓవర్లకు స్కోరు 139/2. ఆరు ఓవర్లలో 81 పరుగులు చేయాల్సి ఉండగా.. కాన్వే, దూబె ఊపుమీదుండడం, ఇంకా జడేజా, శంకర్, ధోని ఆడాల్సి ఉండడంతో చెన్నైకి మెరుగైన అవకాశాలే కనిపించాయి. కానీ తర్వాతి ఓవర్ నుంచి పంజాబ్ బౌలర్లు వ్యూహం మార్చారు. వేగం తగ్గించి, దూరంగా బంతులేస్తూ పరుగులు కట్టడి చేశారు. అసహనానికి గురైన దూబె ఫెర్గూసన్‌కు వికెట్ ఇచ్చేశాడు. అయిదో స్థానంలో వచ్చిన ధోని కూడా వేగంగా ఆడలేకపోయాడు. కాన్వే షాట్లు ఆడలేక రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. 24 బంతుల పాటు బౌండరీయే రాకపోవడంతో చెన్నైకి దారులు మూసుకుపోయాయి. ధోని (27) కొన్ని షాట్లు ఆడి కాస్త ఆశలు రేపినా.. చివరి ఓవర్లో 28 పరుగులు చేయాల్సిన స్థితిలో అతను ఔటైపోయాడు. జడేజా (9 నాటౌట్) అద్భుతాలేమీ చేయలేదు.

**ప్రియాంశ్ అదరహో:** మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన పంజాబ్.. రెండో ఓవర్లోనే (ముకేశ్ చౌదరి) ప్రభ్‌సిమ్రన్ (0) వికెట్ కోల్పోయింది. శ్రేయస్ (9), స్టాయినిస్ (4), వధేరా (9), మ్యాక్స్‌వెల్ (1) రెండంకెల స్కోర్లు చేయకుండానే వెనుదిరిగారు. అయినా ఆ జట్టు 219 పరుగులు చేయడం అనూహ్యం. అందుకు ప్రధాన కారణం.. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య విధ్వంసక బ్యాటింగే. ఓ వైపు వికెట్లు పడుతున్నా తనకేమీ పట్టనట్లు అతను సంచలన షాట్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఖలీల్ బౌలింగ్‌లో ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్సర్ బాదిన ప్రియాంశ్.. ఆ ఓవర్లో మరో సిక్సర్ బాదేశాడు. తర్వాత కూడా అతడి విధ్వంసం కొనసాగింది. పవర్ ప్లేలోనే, కేవలం 19 బంతులకే ప్రియాంశ్

అర్ధశతకం పూర్తయింది. 8 ఓవర్లకే సగం వికెట్లు పడిపోయినా.. ప్రియాంశ్ మాత్రం ఆగలేదు. అతడికి శశాంక్ సింగ్ తోడవడంతో పరుగులకు లోటే లేకపోయింది. అశ్విన్ వేసిన 12వ ఓవర్లో ప్రియాంశ్ రెండు సిక్సర్లు బాదితే.. శశాంక్ ఓ సిక్స్ అందుకున్నాడు. 13వ ఓవర్లో బౌలింగ్‌కు వచ్చిన పతిరన (%మీఫ్వవంస్త్రుు ్రఫ్ఱతీుఱు%).. ప్రియాంశ్ ధాటికి వరుసగా 6, 6, 6, 4 సమర్పించుకున్నాడు. ఈ క్రమంలోనే ప్రియాంశ్ సెంచరీ కూడా పూర్తయింది. తర్వాతి ఓవర్లో అతడు ఔటైపోయినా.. పంజాబ్‌కు ఇబ్బంది లేకపోయింది. ప్రియాంశ్‌తో ఆరో వికెట్‌కు 71 పరుగులు జోడించిన శశాంక్.. యాన్సెన్ (34 నాటౌట్‌బీ 19 బంతుల్లో 2ఐ4, 2ఐ6)తో అభేద్యమైన ఏడో వికెట్‌కు 65 పరుగులు జోడించి జట్టుకు భారీ స్కోరునందించాడు.

# లఖ్‌నవూ వదల్లేదు

### కోల్‌కతాపై స్వల్ప తేడాతో గెలుపు

### మెరిసిన పూరన్, మార్ష్





కోల్‌కతా: లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ అదరగొట్టింది. సొంతగడ్డ ఆవల వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. మంగళవారం పరుగుల వరద పారిన మ్యాచ్‌లో 4 పరుగుల తేడాతో కోల్‌కతాను ఓడించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' నికోలస్ పూరన్ (87 నాటౌట్‌బీ 36 బంతుల్లో 7ఐ4, 8ఐ6), మిచెల్ మార్ష్ (81బీ 48 బంతుల్లో 6ఐ4, 5ఐ6) చెలరేగి ఆడటంతో మొదట లఖ్‌నవూ 3 వికెట్లకు 238 పరుగులు చేసింది. ఛేదనలో కోల్‌కతా పోరాడినా 7 వికెట్లకు 234 పరుగులే చేయగలిగింది. ఆజింక్య రహానె (61బీ 35 బంతుల్లో 8ఐ4, 2ఐ6) ఆ జట్టులో టాప్ స్కోరర్. ఆకాశ్‌దీప్ (2/55), శార్దూల్ ఠాకూర్ (2/52) ప్రత్యర్థిని కట్టడి చేశారు.

రహానె పోరాడినా..: 239 పరుగుల ఛేదనలో కోల్‌కతా దూకుడుగా ఆడింది. ఆరంభంలో డికాక్ (15) వికెట్ పడినా.. నరైన్ (30బీ 13 బంతుల్లో 4ఐ4, 2ఐ6) తోడుగా కెప్టెన్ రహానె ఎదురుదాడికి దిగాడు. ఈ జోడీ మెరుపు షాట్లతో విరుచుకుపడటంతో బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఆరంభంలో నరైన్ దూకుడుగా ఆడితే.. తర్వాత రహానె అందుకున్నాడు. ఇద్దరూ 12 బంతుల్లో తలో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 30 చొప్పున పరుగులు చేయడం విశేషం. వీరి ధాటికి కోల్‌కతా.. పవర్‌ప్లే ఆఖరికి 90/1తో గెలుపు దిశగా దూసుకెళ్లింది. అయితే లెగ్‌స్పిన్నర్ దిగ్వేశ్ రాఠి తన తొలి ఓవర్లోనే నరైన్‌ను ఔట్ చేసి ప్రత్యర్థిని దెబ్బ తీశాడు. గత రెండు మ్యాచ్‌ల్లో నోట్‌బుక్ సంబరాలతో జరిమానాను ఎదుర్కొన్న దిగ్వేశ్.. ఈసారి గడ్డి మీద రాస్తున్నట్లు సంబరాలు చేసుకున్నాడు. నరైన్ ఔటైనా కోల్‌కతా రన్‌రేట్ ఆగలేదు. అతడి స్థానంలో వచ్చిన వెంకటేశ్ అయ్యర్ (45బీ 29 బంతుల్లో 6ఐ4, 1ఐ6) దూకుడు కొనసాగించాడు. 12వ ఓవర్ చివరి బంతికి శార్దూల్ బౌలింగ్‌లో రహానె ఔటయ్యేసరికి జట్టు స్కోరు 162/3. అప్పటికి కోల్‌కతాకే విజయావకాశాలు ఎక్కువ. కానీ అప్పటివరకు ఫోర్లు, సిక్సర్లతో అలరించిన కేకేఆర్ బ్యాటర్లు అనూహ్యంగా తడబడ్డారు. 23 పరుగుల వ్యవధిలో మరో 4 వికెట్లు కోల్పోయిన కోల్‌కతా 185/7తో ఓటమి బాటలో నడిచింది. రమణ్‌దీప్ (1), రఘువంశీ (5), వెంకటేశ్, రసెల్ (7) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. 2 ఓవర్లలో 38 పరుగులు అవసరమైన స్థితిలో రింకు సింగ్ (38 నాటౌట్‌బీ 15 బంతుల్లో 6ఐ4, 2ఐ6) మెరుపు షాట్లు ఆడాడు. అద్భుతం ఏమైనా జరుగుతుందేమో అనిపించింది. కానీ ఆఖరి ఓవర్లో 24 పరుగులు అవసరం కాగా కోల్‌కతా 19 పరుగులే చేసి స్వల్ప తేడాతో ఓడింది.




**బాదేసిన పూరన్, మార్ష్:** అంతకుముందు లఖ్‌నవూ ఇన్నింగ్స్‌లో పూరన్, మిచెల్ మార్ష్ ఆటే హైలైట్. ఆరంభంలో మార్ష్ దూకుడు ప్రదర్శిస్తే.. తర్వాత పూరన్ రెచ్చిపోయి ఎల్ఎస్‌జీకి భారీ స్కోరు అందించాడు. మొదట మార్‌క్రమ్ (47)తో కలిసి మిచెల్ మార్ష్ బాదుడు షురూ చేశాడు. నాలుగో ఓవర్లో మార్‌క్రమ్ రెండు ఫోర్లు, సిక్స్ బాదితే.. నరైన్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్‌తో మార్ష్ స్కోరు పెంచాడు. మార్ష్-మార్‌క్రమ్ పోటీపడి షాట్లు ఆడడంతో 10 ఓవర్లకు లఖ్‌నవూ 95/0తో నిలిచింది. ఈ స్థితిలో మార్‌క్రమ్‌ను ఔట్ చేసిన హర్షిత్ రాణా.. కోల్‌కతాకు బ్రేక్ ఇచ్చాడు. కానీ ఆ ఆనందం కాసేపే! పూరన్ రాకతో కేకేఆర్ పరిస్థితి పెనం నుంచి పొయ్యిలోకి పడినట్లు అయింది. ఎడాపెడా బాదిన పూరన్.. కోల్‌కతా బౌలింగ్‌ను కకావికలం చేశాడు. అయిదు మ్యాచ్‌ల్లో నాలుగో అర్ధసెంచరీ చేసిన మార్ష్ కూడా జోరు కొనసాగించడంతో ఎల్ఎస్‌జీ స్కోరు దూసుకెళ్లింది. మార్ష్ వెనుదిరిగినా పూరన్ తగ్గలేదు. భారీ షాట్లు ఆడిన అతడు... ఓ మెరుపు సిక్సర్‌తో 21 బంతుల్లోనే అర్ధసెంచరీ అందుకున్నాడు. రసెల్ వేసిన 18వ ఓవర్లో ఈ విండీస్ బ్యాటర్ మరింత చెలరేగాడు. 2 సిక్స్‌లు, 3 ఫోర్లతో 24 పరుగులు రాబట్టాడు. 17.3 ఓవర్లకే 200 మార్కు దాటిన లఖ్‌నవూ.. చివరికి ఐపీఎల్‌లో తన రెండో అత్యధిక స్కోరుతో ఇన్నింగ్స్ ముగించింది.

## కంకషన్ ప్రభావం.. 27ఏళ్లకే క్రికెటర్ రిటైర్మెంట్




సిడ్నీ: ఆస్ట్రేలియా యువ బ్యాటర్ విల్ పుకోవ్‌స్కీ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 27 ఏళ్ల పుకోవ్‌స్కీ అనూహ్యంగా ఆటకు వీడ్కోలు ప్రకటించాడు. కంకషన్ ప్రభావంతో క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. 2024 మార్చిలో విక్టోరియాతో షెఫీల్డ్ షీల్డ్ కప్‌లో టాస్మానియా తరఫున ఆడుతున్నప్పుడు రైలీ మెరిడిత్ సంధించిన బంతి పుకోవ్‌స్కీ హెల్మెట్‌ను బలంగా తాకింది. తీవ్రమైన నొప్పితో బాధపడిన పుకోవ్‌స్కీ కంకషన్‌తో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అనంతరం పరీక్షలు నిర్వహించగా అతను క్రికెట్ ఆడే పరిస్థితిలో లేనట్లు తేలింది. స్వతంత్ర వైద్య బృందం సూచనల మేరకు అతను రిటైర్మెంట్ ప్రకటించాడు. "మెరుగైన స్థితిలో తిరిగొస్తే బాగుండేది. మళ్లీ నేను క్రికెట్ ఆడను ఇకమీదట నేనెప్పుడూ ఏ స్థాయి క్రికెట్‌లోనూ ఆడలేను. కానీ విక్టోరియా ప్రిమియర్ క్లబ్ మెల్‌బోర్న్‌కు కోచ్‌గా సేవలు అందిస్తా" అని పుకోవ్‌స్కీ తెలిపాడు. 2021 జనవరిలో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసిన పుకోవ్‌స్కీ ఒకేఒక్క టెస్టు ఆడాడు. సిడ్నీలో భారత్ తో టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 72 పరుగులు సాధించాడు.


## అతిగా మార్పులు చేయం



ముంబయి: తుది జట్టులో అతిగా మార్పులు చేయబోమని ముంబయి ఇండియన్ చీఫ్ కోచ్ మహేల జయవర్ధనె అన్నాడు. సీనియర్ ఆటగాళ్లు సత్తాచాటేందుకు మద్దతుగా నిలుస్తామని తెలిపాడు. ఇప్పటి వరకు 5 మ్యాచ్‌లాడిన ముంబయి నాల్గింట్లో ఓడింది. "తుది జట్టులో అతిగా మార్పులు చేయం. ఫలితాలు మేం కోరుకున్న విధంగా రాకపోవచ్చు. కానీ మేం మంచి క్రికెట్ ఆడుతున్న విషయాన్ని అంగీకరించాల్సిందే. ఇప్పటికీ సీనియర్లు, జట్టులోని ఆటగాళ్లందరినీ సమర్థిస్తున్నా. వాళ్లలో నైపుణ్యం ఉంది. ఆటలో ఇంకాస్త క్రూరంగా ఉండాలి. కొన్నిసార్లు ఒకటి, రెండు ఓవర్లలో క్రమశిక్షణ కోల్పోతున్నాం. బ్యాటింగ్‌లో కూడా. ఇది సరిదిద్దుకోవాల్సిన అంశం. ఓటమి ఎప్పుడైనా గొప్ప విషయం కాదు. మనపై మనకే అనుమానాలు మొదలవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో కొన్నిసార్లు కొత్త ముఖాలు వస్తే అనుభవం లేకపోవడం వల్ల మరింత క్లిష్టంగా ఉండొచ్చు. కఠిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో అనుభవజ్ఞులకు బాగా తెలుసు. మానసికంగా దృఢంగా ఉంటారు. వారిపైనే మేం ఆధారపడతాం" అని జయవర్ధనె వివరించాడు.

### వుషు ప్రపంచకప్‌లో ముకేశ్‌కు స్వర్ణం

జియాంగిన్ (చైనా): సాండా ప్రపంచకప్‌లో భారత వుషు ఆటగాడు ముకేశ్ చౌదరి (75కేజీ) స్వర్ణం సాధించాడు. మరో అయిదుగురు భారత క్రీడాకారులు ఫైనల్లో అడుగుపెట్టారు. కుశాల్ (48కేజీ), రవి పాంచాల్ (65కేజీ), అనుజ్ కుమార్ (52వ), రజత్ చరక్ (85కేజీ) పసిడి కోసం పోటీపడనున్నారు. మహిళల 48 కేజీ విభాగంలో చవ్వి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. వుషు క్రీడలో సాండా ఒక విభాగం.



# ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటా..



తన 16 ఏళ్ల కెరీర్‌పై రకుల్ ప్రీత్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. జీవితంలో ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా ముందుకు సాగాలన్నారు. టాలీవుడ్, బాలీవుడ్ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ నటి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడినట్లు చెప్పారు. “ఈ ఇండస్ట్రీలో జయాపజయాలు సహజం. అవి జీవితంలోనూ భాగమే. కెరీర్‌లో స్థిరపడే కొద్దీ మార్పులు వస్తాయి. ఎన్ని కష్టాలు వచ్చినా తిరిగి రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలి. మనపై మనకు నమ్మకం ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది.

నా విషయానికొస్తే.. నేను ఎంత బిజీగా ఉంటే అంత ప్రశాంతంగా ఉంటాను. వరుస షూటింగ్ షెడ్యూల్స్ ఉన్నప్పుడు ఒత్తిడిగా అనిపించదు. షూటింగ్స్ లేనప్పుడు విరామ సమయాల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతాను. ప్రతిరోజూ వర్క్‌కు వెళ్లడం, కెమెరాను ఎదుర్కోవడం నా జీవితంలో భాగమయ్యాయి. ఈ దినచర్యే నన్ను ఉన్నత స్థానానికి తీసుకువెళ్తుంది. ఎప్పటికీ ఇదే కొనసాగాలని కోరుకుంటున్నా” అని రకుల్ అన్నారు.

# అందుకే ఓపిక పట్టండి

## ‘ది రాజాసాబ్’ విడుదలపై మారుతి

ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తున్న చిత్రం ‘ది రాజాసాబ్’ . ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ రిలీజ్ గురించి ఓ ఫ్యాన్.. సోషల్ మీడియా వేదికగా దర్శకుడిని స్పష్టత కోరాడు. “కావాల్సినంత సమయం తీసుకోండి. అవుట్‌పుట్‌పై మీరెప్పుడు సంతృప్తిగా ఉంటే అప్పుడు ‘రాజాసాబ్’ను రిలీజ్ చేయండి. కానీ, నవంబరులో వస్తుందా? వచ్చే ఏడాదా? ఇంకెప్పుడైనా? అన్నది మీడియా ద్వారా అధికారిక సమాచారం ఇవ్వండి. అభిమానులు ఇబ్బంది పెట్టరు” అని పేర్కొన్నాడు. దీనిపై మారుతి స్పందిస్తూ.. “పీపుల్ మీడియా ఫ్యాక్టరీ (నిర్మాణ సంస్థ) మీకు ఆ సమాచారం ఇస్తుంది. సీజీ వర్క్ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత నిర్మాతలు విడుదల తేదీ ప్రకటిస్తారు. ఈ ప్రాసెస్‌లో ఎన్నో అంశాలు ఇన్వాల్వ్ అయి ఉంటాయి. ఇది ఒక్కరు చేసే పని కాదు. అందుకే సమయం పడుతుంది. కాస్త ఓపిక పట్టండి. మీ అంచనాలు అందుకునేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడుతున్నారు” అని చెప్పారు.

“కొంచెం టాకీ పార్ట్, కొన్ని పాటల చిత్రీకరణ మిగిలి ఉంది. మన సినిమా కోసం పలు సీజీఐ స్టూడియోలు పని చేస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన కొన్ని స్టూడియో అవుట్‌పుట్ బాగుంది. ఇతర స్టూడియోల వర్క్ కూడా అలానే ఉంటుందని ఆశిస్తున్నా. సాంగ్స్ షూటింగ్స్ పూర్తికాగానే లిరికల్ వీడియోలు రిలీజ్ చేస్తాం. మా హార్డ్‌వర్క్ మీకు చూపించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా” అని అన్నారు.



# అవును..నేను ఒంటరినే



అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. ’ఓదెల 2’ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు- ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. ‘మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ దానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు.
అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. ‘జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై

# అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది



సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన ’గుడ్ బ్యాడ్ అగ్లీ’ ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. ’గుడ్ బ్యాడ్ అగ్లీ’ తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు‘ అని చెప్పారు.

అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ’గుడ్ బ్యాడ్ అగ్లీ’ కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన -ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు-కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని ’గాడ్ బ్లస్ యూ’ అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది.

# వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్

గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-ట్రైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఒకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.

# లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్



అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ’లెనిన్’. అక్కినేని నాగార్జున, సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా ’లెనిన్’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు- సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,